## యస్.బి.ఐ.టి.లో
## మహిళా ఉపాధ్యాయ దినోత్సవం





జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి


ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

గురువారం 5
డిసెంబర్ 2024



# గ్రామాల్లోనూ టోల్‌గేట్లు?




- ఊరు దాటితే టోల్ తీసుడే!
- పంచాయతీ, ఆర్‌అండ్‌బీ రోడ్లు ప్రైవేట్ పరం
- సర్కార్ 40%, ప్రైవేట్ 60% భాగస్వామ్యం
- హ్యామ్‌తో 30వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం
- మూడేండ్లలో పూర్తికి ముఖ్యమంత్రి ఆదేశం
- ఇక వందల సంఖ్యలో రానున్న టోల్‌గేట్లు

హైదరాబాద్

ఇక రాష్ట్రంలో ఒక ఊరి నుంచి మరో ఊరికి వెళ్లాలన్నా టోల్ ట్యాక్స్ కట్టాల్సిన పరిస్థితి రాబోతున్నది. ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో 12 వేల కిలోమీటర్లు, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 17,700 కిలోమీటర్ల రోడ్లను హైబ్రిడ్ యాన్యుటీ మాడల్ (హ్యామ్) విధానంలో నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం ఆదేశాలు జారీచేశారు. రాష్ట్రంలో దాదాపు 30 వేల కిలోమీటర్ల రోడ్లను ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో (పీపీటీ) నిర్మించనున్నారు. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా వందల సంఖ్యలో టోల్ గేట్లు రానున్నాయి. సాధారణంగా రోడ్ల నిర్మాణంలో రెండు రకాలుంటాయి. మొదటిది ఈపీసీ. దీన్ని ఇంజినీరింగ్, ప్రొక్యూర్మెంట్, కన్‌స్ట్రక్షన్ విధానం అంటారు. ఇందులో ప్రభుత్వం డబ్బులు చెల్లించి ప్రైవేట్ సంస్థతో రోడ్ల డిజైన్లు, నిర్మాణం చేయిస్తుంది. నిర్వహణ బాధ్యత ప్రభుత్వమే చూసుకుంటుంది. రెండోది బీవోటీ. దీన్ని బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ విధానం అంటారు. అంటే ప్రైవేట్ - మిగతా2లో

## విధి నిర్వహణలో పోలీస్ వ్యవస్థకు వన్నెతెచ్చేలా ఉండాలి



మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ లో సత్తుపల్లి నందు ఇటీవలే 9 నెలల పోలీసు శిక్షణను ముగించుకున్న సంధర్భముగా పాసింగ్ ఔట్ పరేడ్ కార్యక్రమము శుక్రవారం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిదిగా ఖమ్మం జిల్లా కమిషనర్ శ్ సునిల్ దత్ ఐపీఎస్ పాల్గొనగా, కమాండెంట్ శ్రీ చటర్జీ పుష్పగుచ్చం ఇచ్చి సాదరంగా ఆహ్వానించినారు.

## కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

సంక్రాంతి పండుగ రానున్న నేపథ్యంలో కోడి పందాలను నివారించే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఈరోజు పోలీస్ అధికారులతో కోడిపందేల నిర్వహించకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ లో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా కోడిపందేలను నియంత్రించేందుకు డివిజన్, మండల, గ్రామస్థాయిలో టీమ్లను ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బంధీగా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో కోడిపందేలు,



## సావిత్రి బాయ్‌కు మంత్రి కొండా నివాళి

**హైదరాబాద్ :** మహిళా సాధికారతకు పర్యాయపదం సావిత్రీబాయి పూలే అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. నేడు సావిత్రీబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకుని మంత్రి కొండా సురేఖ హైదరాబాద్ జూబ్లిహిల్స్ లోని మంత్రి నివాసంలో పుష్పాంజలి ఘటించి, నివాళు లర్పించారు. మహిళల పై తీవ్ర అణచివేత, వివక్ష కొనసాగుతున్న ఆ కాలంలోనే మహిళలకు విద్య కోసం, స్త్రీజాతి విముక్తి కోసం పోరాడి ధీరవనితగా సావిత్రీబాయి పూలే ఖ్యాతిగడించారని మంత్రి అన్నారు. అనాథ పిల్లలు, స్త్రీలకు శరణాలయాలు, ఆశ్రమాలు నెలకొల్పడంతో పాటు సాంఘిక దురాచారాల నిర్మూలనకు, సమాజ ఉద్ధరణకు తన జీవితాన్ని అర్పించిన త్యాగశీలిగా ఈ ప్రపంచం సావిత్రీబాయి పూలేని సదా గుండెల్లో పెట్టుకుంటారని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు స్వేచ్ఛ లభిస్తే ఈ ప్రపంచానికి బానిసత్వం నుండి విముక్తి లభించినట్టేనని భావించిన కాంగ్రెస్ పార్టీ ఆది నుండి వారికి సమాన అవకాశాలు, సాంఘిక, ఆర్థిక, రాజకీయ హక్కులను కల్పించేందుకు కట్టుదిట్టమైన కార్యాచరణను అమలు చేస్తున్నదని మంత్రి సురేఖ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అవలంబించిన విధానాలే నేడు స్త్రీలు అన్ని రంగాల్లో రాణించేందుకు భూమికను ఏర్పరిచాయని స్పష్టం చేశారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళల స్వయం సాధికారత దిశగా అమలు చేస్తున్న పథకాలు, కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని తెలిపారు. సావిత్రిబాయి పూలే జయంతిని తెలంగాణ రాష్ట్రంలో మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరపాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించడం పట్ల మంత్రి సురేఖ హర్షం వ్యక్తం చేశారు. స్త్రీవాదం పట్ల, మహిళల అభ్యున్నతి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికికున్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమి అన్నారు.

## మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం పట్ల ప్రజా సంఘాల హర్షం

**మంథని :** చదువుల తల్లి సావిత్రి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం పట్ల మంథని కి చెందిన ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.
శుక్రవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేయడం జరిగిందని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు అదేవిధంగా మంథనిలో నిరుపయోగంగా ఉన్న గ్రంథాలయాన్ని అందరికీ అందుబాటులో విధంగా తీసుకువచ్చి విద్యార్థులకు నిరుద్యోగ యువతకు మంథని ప్రజానీకానికి ఉపయోగపడేలా మరియు మంథని కేంద్రంలో సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారిని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏల్పుల సురేష్, కెవిపిఎస్ మంథని లింగయ్య, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు బందెల రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.

## గ్రామాల్లోనూ టోల్‌గేట్లు?

-మొదటిపేజీ తరువాయి

కంపెనీలు రోడ్డు నిర్మించి కొన్నేండ్లపాటు టోల్‌గేట్ల ద్వారా ప్రజల నుంచి పన్నులు వసూలు చేసుకుంటాయి. నిర్ణీత గడువు ముగిసిన తర్వాత ఆ రోడ్లను ప్రభుత్వానికి అప్పగిస్తాయి. ఈ రెండు విధానాలను కలుపుతూ తెరమీదికి వచ్చిన విధానమే హ్యామ్. ఈ విధానంలో రోడ్ల నిర్మాణానికి అయ్యే ఖర్చులో ప్రభుత్వం 40 శాతం ఖర్చు భరిస్తే.. ప్రైవేట్ కంపెనీలు 60 శాతం భరించాల్సి ఉంటుంది. రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రైవేట్ కంపెనీలు టోల్ గేట్లు ఏర్పాటు చేసి ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తాయి.

### గ్రామాల్లోనూ టోల్‌గేట్లు?

హ్యామ్ విధానాన్ని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) కొన్నేండ్లుగా అమలు చేస్తున్నది. ఢిల్లీ–మీరట్ ఎక్స్‌ప్రెస్ వే, పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్ వే వంటివి హ్యామ్ విధానంలోనే నిర్మించారు. నాగ్‌పూర్–ముంబై సమృద్ధి ఎక్స్‌ప్రెస్‌వే, లక్నో–అయోధ్య ఎక్స్‌ప్రెస్ వే, రాయ్‌పూర్–విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్‌వే ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నాయి. హైవేలకే పరిమితమైన ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు గ్రామాలకు విస్తరించాలని నిర్ణయించింది. తద్వారా ప్రస్తుతం రాష్ట్ర రహదారులకే పరిమితమైన టోల్‌గేట్లు సమీప భవిష్యత్తులో గ్రామాల్లోనూ వస్తాయని చెప్తున్నారు. మూడేండ్లలో రోడ్ల నిర్మాణం పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు. అంటే.. 2028 నుంచి ఊరు దాటాలంటే ట్యాక్స్ కట్టాల్సి వస్తుందన్నమాట!

# రైతు కూలీల సాయంపై తర్జన భర్జనలు

**వరంగల్ :** భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి 12వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని..ఎన్నికలప్పుడు హామీ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. అధికారంలోకి వచ్చి ఏడాది అయిపోయింది. రేవంత్ ప్రభుత్వం రెండో ఏడాదిలోకి అడుగుపెట్టింది. దీంతో సంక్రాంతి కానుకగా రైతుభరోసా ఇంప్లిమెంట్ చేయాలని భావిస్తున్నారుఅదే సమయంలో భూమి లేని రైతు కూలీలకు ఆర్థిక సాయం అమలుపై రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఒక్క ఎకరా కూడా వ్యవసాయ భూమి లేకుండా, కూలి పనులు చేసుకొని జీవిస్తున్న అత్యంత నిరుపేదలకు ఆర్థిక సాయం చేసే పథకాన్ని ఈ నెలలోనే ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయితే రాష్ట్రంలో భూమి లేని రైతు కూలీల్లో అర్హులను గుర్తించడం కష్టతరంగా మారిందని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఇంటింటి సర్వే లెక్కల ప్రకారం తెలంగాణలో మొత్తం కోటి 16లక్షల కుటుంబాలు ఉన్నాయి. దీంట్లో పట్టాదారు పాసు పుస్తకాలున్న రైతులు 70 లక్షలని రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. మిగిలిన 46 లక్షల కుటుంబాలకు భూమి లేదు. వీరిలో నిరుపేదలను గుర్తించేందుకు జాతీయ ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును ప్రాతిపదికగా తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. తెలంగాణలో మొత్తం 53 లక్షల మందికి ఉపాధి హామీ గుర్తింపు కార్డులున్నా, వారిలో 32 లక్షల మంది మాత్రమే రోజూ కూలీ పనులకు వెళ్తున్నట్లు కార్డులు చలామణిలో ఉన్నాయి. ఈ కార్డుదారుల్లో భూమి లేని వారు దాదాపు 21 లక్షల నుంచి 23 లక్షల వరకు ఉండొచ్చని ప్రభుత్వం ప్రాథమిక అంచనాకు వచ్చింది. కానీ వీరిని




మాత్రమే 12వేల రూపాయల ఆర్థిక సాయానికి అర్హులుగా గుర్తిస్తే..మిగతా వారి నుంచి వ్యతిరేకత వస్తుందన్న ఆందోళన ప్రభుత్వ వర్గాల్లో కనిపిస్తోంది.రైతు కూలీలకు సాయంపై ఏ ప్రాతిపదికన లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందజేయాలన్న దానిపై ప్రభుత్వం దగ్గర ఇంకా క్లారిటీ లేదని తెలుస్తోంది. కొంతమంది ఉపాధి హామీ కూలీలను మాత్రమే రైతు కూలీలని అర్హులుగా గుర్తించి, మిగతా వారిని తప్పిస్తే వారిలో వ్యతిరేకత వస్తుందని భావిస్తున్నారట ప్రభుత్వ పెద్దలు. దాని ప్రభావం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందని అంచనా వేస్తున్నారట.ఒకవేళ ఏ షరతు లేకుండా ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలుగా ఉన్న 46 లక్షల మందికి ఏడాదికి 12 వేల చొప్పున చెల్లిస్తే 5వేల 2వందల కోట్లు అవసరం అవుతాయి. అంటే మొదటి విడతలో 6వేల చొప్పున చెల్లించినా 2వేల 600 కోట్లు కావాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇంత పెద్ద మొత్తంలో నిధులను చెల్లించే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదంటున్నారు అధికారులు. అలా కాదని ఉపాధి హామీ పనులకు వెళ్తున్న 23 లక్షల మందికి 12వేల చొప్పున చెల్లిస్తే 2వేల 7వందల కోట్ల రూపాయలు కావాల్సి ఉంటుంది. అంటే మొదటి విడతలో 6వేలు చెల్లిస్తే 1350 కోట్లు అవసరం. కాబట్టి ఆర్థిక భారాన్ని దృష్టిలో పెట్టుకుని ఉపాధి హామీ పనులకు వెళ్తున్న వారికి మాత్రమే 12వేల సాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పంటలు పండించే రైతులతో పాటు, పది ఎకరాలలోపు భూములకు మాత్రమే పెట్టుబడి సాయం ఇవ్వాలనే యోచనలో ఉంది రేవంత్ సర్కార్. అయితే రైతు భరోసా, రైతు కూలీలకు సాయంపై కోత పెడితే పబ్లిక్ రెస్పాన్స్ ఎలా ఉంటుందోనని టెన్షన్ పడుతోంది ప్రభుత్వం. ఇప్పటికే రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని ప్రతిపక్షం విమర్శిస్తోంది. ఇది కోతల ప్రభుత్వమని ఇప్పటికే అపోజిషన్ అటాక్ చేస్తోంది. ఈ నేపథ్యంలో రైతు భరోసా, రైతు కూలీలకు సాయంపై కసరత్తు చేయడంలో బిజీగా ఉందట తెలంగాణ ప్రభుత్వం. చూడాలి మరి ప్రభుత్వం గైడ్‌లైన్స్ రిలీజ్ చేసిన తర్వాత పబ్లిక్ రెస్పాన్స్ ఎలా ఉంటుందో.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ మట్టా జన్మదిన వేడుకలు

**- పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు.**

**సత్తుపల్లి జనవరి3 ప్రజా జ్యోతి.**

పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలను కిరాణా మర్చంట్ కళ్యాణ మండపంలో ఆర్యవైశ్యులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్ నాయకత్వంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతుల పిలుపు మేరకు,చిరు వ్యాపారులకు కూరగాయల బండ్లు, వికలాంగులకు మూడు చక్రాల సైకిళ్లు,మండల పరిధిలోని రెండు ప్రభుత్వ పాఠశాలకు ఇనుప బీరువాలు, వీధి వ్యాపారస్తులకు గొడుగులు, చిరు వ్యాపారస్తులకు సోలార్ బల్బులు ఎమ్మెల్యే దంపతుల చేతుల మీదుగా అందించి,అందరి ప్రశంసలు,మన్నలను పొందే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించి, నూతన వరవడికి శ్రీకారం చుట్టారు. అనంతరం భారీ కేకును కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ,ఆయన జన్మదిన సందర్భంగా ఆర్యవైశ్యులందరు కలిసి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసి ఎంతోమందికి చేయూతగా ఉండటం ఆదర్శనీయమని,ఎన్నో సంవత్సరాలుగా ఆర్యవైశ్యులు సేవా కార్యక్రమాలు పెట్టింది పేరు అని, దయానంద్ పుట్టినరోజు సందర్భంగా సుమారు 3 లక్షల రూపాయలు విలువైన చిరు వ్యాపారులకు చేయూతగా ఉండటం పట్ల వారిని అభినందించారు. ఈ మధ్యకాలంలో కొంతమంది పని పాట లేని వాళు ్ళ, అవినీతి చేస్తున్నారని ప్రచారం చేస్తున్నారు అని, వాళ్లకు దమ్ము ఉంటే నిరూపించండి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాను, గత పది సంవత్సరాల కాలం లో జూదం,బెట్టింగ్, గంజాయి వంటివి పెరిగిపోవడంతో ఎన్నో కుటుంబాలు రోడ్డు మీద పడ్డాయని, మా నియోజకవర్గంలో అలాంటివి ఎప్పటికీ జరగనివ్వనని, గంజాయి కి అలవాటు పడి విద్యార్థులు తమ జీవితాలను పాడు చేసుకున్నారని, అవినీతికి తావు లేకుండా పరిపాల సాగిస్తామని,ప్రజల అభివృద్ధి సంక్షేమమే మా లక్ష్యంగా పనిచేస్తామని, గత పది సంవత్సరాలు ప్రజలు మమ్మల్ని నమ్ముకుని ఉన్నారని, దయానంద్ ను డైరెక్ట్ గా ఎదుర్కొనే దమ్ము లేక ఆయన కుల ధ్రువీకరణ పత్రాన్ని రద్దు చేపించారు, అయినా ప్రజల తరపున తరపున రాగమయి ఉండి,తొలి మహిళగా గెలిచి







సత్తుపల్లి చరిత్ర తిరగరాసిన ఘనత మట్టా కుటుంబానికి మీ అందరి వల్లే దక్కిందని సగర్వంగా చెప్పుకుంటున్నాము. మేము ఉన్నది ప్రజల కోసమే, జీవితాంతం వారి కోసమే సేవ చేస్తాము అని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలోవారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివవేణు, గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్, రఫీ, గ్రాండ్ మౌలాలి, గంగ్ర విజయ సారధి రెడ్డి, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, యూనిస్, కమల్ పాషా, వంగరి రాకేష్, దోసపాటి ప్రసాద్, పోలిశెట్టి శివకుమార్, ఆర్య వైశ్యులు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు ఖమ్మం కు డాక్టర్ కే ఏ పాల్ రాక

**-సర్పంచ్ లు మేధావులతో ఆత్మీయ సమావేశం**

**-మధ్యాహ్నం 12 గంటలకు మీడియాతో ముఖాముఖి**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

లిప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కేఏ పాల్ నేడు 4వ తేదీ శనివారం ఖమ్మంకు రానున్నారు. ప్రజాశాంతి పార్టీని మరింత ప్రతిష్ట పరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ లు, పలు సామాజిక వర్గాలకు చెందిన మేధావులతో జిల్లాల వారిగా ఆయన ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తూ వస్తున్నారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజాశాంతి పార్టీని బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా క్యాంపియన్ చెపడుతూ ఇప్పటికే పలు జిల్లాలలో సమావేశాలను నిర్వహించారు. ఈనెల 4న మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మం బైపాస్ రోడ్డు లోని కృష్ణ ఫంక్షన్ హాల్ లో మీడియాతో ఆయన సంభాషించనున్నారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు సర్పంచులు మేధావులతో జరిగే ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు వివిధ వర్గాలకు చెందిన మేధావులు పాల్గొని ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ కె ఏ పాల్ విజ్ఞప్తి చేశారు. డాక్టర్ కే ఏ పాల్ రాక సందర్భంగా నిర్వాహకులు ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ ఆత్మీయ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు చేశారు.

# సీఎం కప్ క్రీడా పోటీల్లో కారేపల్లి విద్యార్థి జయవంత్ ఉత్తమ ప్రతిభ

**-అభినందించిన ప్రిన్సిపల్ విజయకుమారి.**



**కారేపల్లి,డిసెంబర్ 03,ప్రజా జ్యోతి:**

ఇటీవల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సీఎం కప్ క్రీడా పోటీల్లో సింగరేణి మండలానికి చెందినకారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి రాష్ట్ర స్థాయిలో బహుమతిని పొందారు.కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సర ఎంపీసీ విద్యార్థి జయవంత్ సీఎం క్రీడా పోటీల్లో (ఉషూ,సాండా) జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రధమ ద్వితీయ బహుమతులను పొందాడు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విజయ కుమారి మాట్లాడుతూ..రాష్ట్రస్థాయిలో తమ కళాశాల విద్యార్థి బహుమతులు పొందడం అభినందనీయమని అన్నారు.చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తూ యువత ఆదర్శంగా నిలవాలని అన్నారు.వార్షిక పరీక్షల దృష్ట్యా నిరంతరం శ్రమించి మంచి ఫలితాలను పొందాలని విద్యార్థులకు సూచించారు.ప్రిన్సిపల్ విజయ్ కుమారితో పాటు అధ్యాపక అధ్యాపకేతర బృందం జయంత్ ను అభినందించారు.

# అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో దయానంద్ జన్మదిన వేడుకలు

**- రక్తదానం చేసి స్ఫూర్తిగా నిలిచిన అనిల్ చౌదరి**

**- తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం చేసిన యువకులు**

**తల్లాడ, జనవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్):**

సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ భర్త, కాంగ్రెస్ రాష్ట్ర నేత మట్టా దయానంద్ జన్మదిన వేడుకలను శుక్రవారం తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. తొలుత మిట్టపల్లి ప్రధాన రహదారి వద్ద టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జన్మదిన వేడుకల కేకును అనిల్ చౌదరి, మండల నాయకుల సమక్షంలో కట్ చేశారు. అనంతరం ఆయన తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరం నిర్వహించి ఆయన రక్తాన్ని దానం చేశారు. పార్టీ కార్యకర్తలు, యువకులతో రక్తాన్ని సేకరించి హాస్పిటల్స్ కు అందించారు. రక్తం లేక అనేకమంది తనసేమియా బాధితులు పడుతున్నారని, వాటికి గుర్తించి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దయానంద్ జన్మదినం సందర్భంగా రక్తాన్ని సేకరించి అందించడం సంతోషంగా ఉందని అనిల్ అన్నారు. మండల నాయకులు కాపా సుధాకర్, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, జక్కంపూడి కిషోర్, కటికి కిరణ్ దగ్గుల రఘుపతి రెడ్డి, కటికి కిరణ్, గోవిందు శ్రీనివాసరావు, తాళ్ళ జోసెఫ్, దీవెల కృష్ణయ్య, యూత్ అధ్యక్షులు వారాల అజయ్, మోత్కూరు శ్రీనివాసరావు, కళ్యాణపు వెంకటయ్య, ఆయనకు స్వీట్ తినిపించి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీకాంత్, బుజ్జిబాబు, వరికొల్లి రమేష్, కళ్యాణపు వెంకటయ్య, ఆరే వెంకటేశ్వరరావు, తెనాలి సత్యం, నెల్లూరు అనిల్, భరత్ బాబు, పుల్లయ్య, ఏసోబు, మోకర ముత్తయ్య, పసుమర్తి హరీష్,







ఎక్కిరాల నాగేశ్వరరావు, తెలగారం దాసు తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి లో ఘనంగాసావిత్రిబాయి జయంతి వేడుకలు



కారేపల్లి, జనవరి 3, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల కేంద్రంలో గల తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కమిటీఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద భారత దేశ తొలి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు ఆదర్ల రాములు, కన్వీనర్ బానోత్ రాములు, చంద్ర ప్రకాష్ , జడల వెంకటేశ్వర్లు, మేదరి టోని, పొక్కిలి యుగంధర్ , సమ్మయ్య, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు సోమందుల నాగరాజు, దానబోయిన సమ్మయ్య, తడికమల్ల నరేష్, శనగ రాంబాబు, బందెల రామారావు, తాజుద్దీన్, గంపల వేణు, భయ్యా నాగేశ్వరరావు, ఆదర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



కారేపల్లి,జనవరి 3, ప్రజా జ్యోతి:

సింగరేణి మండలం రేలకాయలపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల లో శుక్రవారం నాడు సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులైన ఎన్. శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సిబ్బంది సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే గొప్ప సంఘసంస్కర్త, మేధావి ,రచయిత్రి భారతీయ తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే తొమ్మిదో ఏటనే జ్యోతిరావు పూలేతో వివాహం జరిగింది అప్పటికి ఆమె నిరక్షరాస్యురాలు తన భర్త జ్యోతిరావు పూలే తనే దగ్గర ఉండి తన గురువుగా తనకు విద్యాభ్యాసం చేశారు. తను నేర్చుకున్న విద్య వృధా కావడం ఇష్టం లేని సావిత్రిభాయి పూలే తన లాగే అందరు మహిళలు చదువుకోవాలని తన భర్త సహకారంతో 1948 జనవరి ఒకటో తేదీన దేశంలోనే తొలి బాలిక పాఠశాలను స్థాపించడం జరిగింది. ఈ పాఠశాలకు బోధనకు వెళ్లే క్రమంలో అగ్రకులాల వాళ్లతో చాలా వేధింపులకు గురవడం జరిగిందని అవన్నీ తట్టుకొని తను బాలిక మహిళా విద్యాభ్యాసానికి అహర్నిశలు కృషి చేశారు. అలాంటి సావిత్రి భాయి పూలే జీవితం మనందరికీ ఆదర్శమని వారి దంపతుల జీవితాన్ని ఆదర్శం తీసుకొని మనం కూడా కష్టపడి జీవితంలో పైకి ఎదగాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డి. భిక్ష, బి. వెంకటేష్, జి. సక్రాం, డి.వీరన్న సిహెచ్. వెంకటేశ్వర్లు, ఎం. రాంబాబు, డిప్యూటీ వార్డెన్ బి. వెంకటేశ్వర్లు, మహిళా ఉపాధ్యాయురాలైన డి.తార, ఉషారాణి శ్రావణ కుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సావిత్రి భాయి పూలే వేషధారి అయిన 10వ తరగతి విద్యార్థి ఏం. జస్వంత్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# విధి నిర్వహణలో పోలీస్ వ్యవస్థకు వన్నెతెచ్చేలా ఉండాలి - సునీల్ దత్ ఐపీఎస్

**-15వ బెటాలియన్ లో ఘనంగా పాసింగ్ ఔట్ పరేడ్.**

సత్తుపల్లి జనవరి3 ప్రజా జ్యోతి.





మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15వ ప్రత్యేక పోలీసు బెటాలియన్ లో సత్తుపల్లి నందు ఇటీవలే 9 నెలల పోలీసు శిక్షణను ముగించుకున్న సందర్భముగా పాసింగ్ ఔట్ పరేడ్ కార్యక్రమము శుక్రవారం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిదిగా ఖమ్మం జిల్లా కమిషనర్ శ్రీ సునీల్ దత్ ఐపీఎస్ పాల్గొనగా, కమాండెంట్ శ్రీ చటర్జీ పుష్పగుచ్చం ఇచ్చి సాదరంగా ఆహ్వానించినారు. అనంతరం శిక్షణర్ధుల వద్దనుండి గౌరవ వందనం స్వీకరించి,కవాతు ప్రదర్శనను తిలకించి,శిక్షణ కాలంలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన శిక్షణర్ధులకు,ట్రైనింగ్ స్టాఫ్ కు భాహుమతులను ప్రదానం చేసినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రైనింగ్ నందు విధి నిర్వహణలో మీరు చూపించే ధైర్యసాహసాలు మొత్తం పోలీసు వ్యవస్థ కే వన్నె తెచ్చేవిదముగా ఉండాలని, సమాజంలోని శాంతి భద్రతల పరిరక్షణకై కృషి చేయాలని, విధినిర్వాహణలో బాగంగా న్యాయాలకు, చట్టాలకు అనుగుణంగా నిజాయితీగా వ్యవహరించాలని తెలియజెప్పినారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా అడిషనల్ కమిషనర్ శ్రీ విజయబాబు , కల్లూరు ఏసిపి రఘు, ఐబి అసిస్టెంట్ డైరెక్టర్ దామోదర్ రెడ్డి, బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీధర్ రాజా, రంగారెడ్డి, సత్తుపల్లి పట్టణ సిఐ టి.కిరణ్ , పి ఆర్ ఓ సాయి బాబు, ఆర్ ఐ, మరియు బెటాలియన్ మినిస్టీరియల్ స్టాఫ్ మరియు ఆఫీసర్స్, కానిస్టేబుల్ ఆఫీసర్స్, హోం గార్డ్స్ మరియు ఔట్ సోర్సింగ్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు, మరియు బ్రాహ్మ కుమారి సమాజం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా

# సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

పాలేరు జనవరి03 ప్రజా జ్యోతి






శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ నందు భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు . ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితమైనటువంటి పరిస్థితి నుంచి అన్ని రంగాలలో భాగస్వామ్యం అవ్వడానికి సావిత్రిబాయి పూలే ప్రారంభించిన మహిళలకు విద్య అనే కార్యక్రమం సాధ్యమైంది అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినం ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవ గా జరుపుకోవడం సంతోషం గా ఉంది అన్నారు.కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ ఈ సమాజంలో ఎన్ని అవమానాలుఎదురైనా కాని మడమ తిప్పకుండ కేవలం 4 సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యనందించారు.ఇలా 1848 లోనే తన భర్త పూలే గారితో కలిసి విద్యాబిఉద్యమం ప్రారంభించిన దేశంలో మొదటి మహిళ ఉపాధ్యాయురాలు ప్రదానోపాధ్యాయురాలు ఈ ధీరవనితనే అన్నారు. ఆ స్ఫూర్తినే ప్రస్తుత మహిళలోకం అలవార్చుకోవాలని అన్నారు.కళాశాల డైరెక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ మహిళలలో కుటుంబం పట్ల సమాజం పట్ల సరైన దృక్పథాన్ని అలవర్చుకొని తాము అభివృద్ధి చెందుతూ తమ కుటుంబాన్ని అభివృద్ధి చెందేలా ప్రయత్నిస్తూ సమాజానికి దోహదపడటానికి జ్యోతిబాపూలే అందించిన మహిళలకు విద్య ద్వారానే సాధ్యమైంది . సావిత్రిబాయి పూలే మహాత్మ జ్యోతిబాపూలే వారు ఎంతో కష్టనష్టాలకు ఎదుర్కొని సమాజంలో మహిళలకు విద్య అందించాలని తపనతో వారు ప్రదర్శించిన ధైర్యసహసాల వల్ల ఈరోజు ప్రతి మహిళ సగర్వంగా బ్రతకడానికి దోహదం చేసింది అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ మహిళలందరినీ విజ్ఞానవంతులను చేయడానికి సావిత్రిబాయి పూలే అవిశ్రాంతంగా పోరాడారు, వాటి ప్రతిఫలాలనే మనం ఇప్పుడు అనుభవిస్తున్నాం దానికి ఉదాహరణగా శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు శ్రీవిద్య, సాయి గీతికలను తెలుపవచ్చు అన్నారు. కళాశాల అభివృద్ధికి వారు చూపే తెగువ వారు ప్రదర్శించే ప్రతిభాపాటవాలు ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకొని తాము ఎదుగుతూ తమ కుటుంబాన్ని కూడా అభివృద్ధి పథంలో నడపాలని కోరారు . కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడానికి భారతదేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలైనటువంటి సావిత్రిబాయి పూలే చూపించిన బాట ఆదర్శనీయమన్నారు . కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ ఒక మహిళ తల్లిగా ఎంతో జాగ్రత్తగా బాధ్యత నిర్వహిస్తుందో ఆ తల్లి ఉపాధ్యాయురాలు అయితే నవసమాజం నిర్మించవచ్చు అని దానికి నిదర్శనం సావిత్రిబాయ్ పూలె అని అన్నారు. కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి మాట్లాడుతూ మహిళలు ధైర్యంగా ముందడుగు వేసి జ్ఞానాన్ని సంపాదించడం తోపాటు తమ కుటుంబ పరువు ప్రతిష్టలను మరింత పెంచే విధంగా వారి యొక్క విద్య దోహదం చేస్తుంది అన్నారు దీనికి బాటలు వేసిన సావిత్రిబాయి పూలే గారికి ప్రతి మహిళ రుణపడి ఉంటుంది అన్నారు. సి ఎస్ ఈ విభాగంలో పనిచేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్ శ్రీమతి డాక్టర్ శారద మాట్లాడుతూ మహిళలకు తమ ఆత్మస్థైర్యాన్ని ఆర్థిక స్వావలంబనకు విద్య మూలం అని దానికి బాటలు వేసిన సావిత్రిబాయి పూలే గారి సేవలు గర్వించదగినయి అన్నారు. కెమిస్ట్రీ విభాగంలో పనిచేస్తున్న డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ మహిళలు ఉన్నత ఉద్యోగాలతో పాటు ఉన్నతమైన ప్రతిభను ప్రదర్శించడానికి విద్య చాలా అవసరమని దాని కోసం పోరాడిన శ్రీమతి సావిత్రిబాయి పూలే సేవలను ప్రతి మహిళ గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి లు కృష్ణ ప్రసాద్, శ్రీ కుమార్ , హరి ప్రసాద్, చిరంజీవి ,పద్మజ, కృష్ణవేణి,కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

-ప్రతి స్త్రీ విముక్తికి విద్య కీలకం - గుండాల కృష్ణ
- సావిత్రీబాయి పూలే 194వ జయంతిని కొనియాడిన మహిళా విద్యార్థినులు మరియు ఉపాధ్యాయులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి





సమాజంలో స్త్రీకి విముక్తి కేవలం విద్య ద్వారానే లభిస్తుందని బలంగా నమ్మిన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. స్త్రీల అణిచివేతకు, సామాజిక మరియు ఆర్థిక స్వాతంత్ర్యం కోసం విద్య మాత్రమే పరిష్కారం చూపిస్తుందని కృష్ణ తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా నిర్వహించిన మహిళల సదస్సులో విద్యార్థినులు మరియు ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కేవలం మహిళలను చైతన్య పరచడమే కాక తను చదువుకోవడంతో పాటు, సొంతంగా స్కూల్ను స్థాపించి ఇతర మహిళలకు విద్యను అందుబాటులో ఉంచి ఆదర్శంగా నిలిచారని వారు తెలిపారు. దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ను గౌరవించుకోవడం యావత్ మహిళా సమాజాన్ని గౌరవించుకోవడమే అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఆనాటి సామాజిక రుగ్మతులకు వ్యతిరేకంగా పోరాడి నిబడటమే కాక స్టైఫెండ్లను అందించి మరీ విద్యను ప్రోత్సహించే వినూత్న విధానం చాలా మంది మహిళలను మొదటిసారిగా తరగతి గదుల్లోకి అడుగు పెట్టేలా ప్రోత్సహించింది అని వారు కొనియాడారు. సావిత్రిబాయి పూలే కేవలం మహిళా సమజోధరణకి పరిమితం కాలేదని, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడి, వితంతు పునర్వివాహాలకు మద్దతు ఇచ్చారని కళాశాల వైస్ ఛైర్ పర్సన్ గుండాల కవిత తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాణ్యం మహిళా ఉపాధ్యాయులందరిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా అధ్యాపకులు, విద్యార్థినులతో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

-మహిళా ఉపాధ్యాయిని లకు ఘన సన్మానం
-దయానంద్ జన్మదినం సందర్భంగా భారీ ర్యాలీ
-పాఠశాల విద్యార్థులకు రగ్గులు పంపిణీ
-రక్తదాన శిబిరం ఏర్పాటు

కల్లూరు జనవరి 03(ప్రజా జ్యోతి):







కల్లూరు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల నందు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయిని లను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి,మండల విద్యాశాఖ అధికారి నివేదిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మదినం పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఏర్పాటు చేయటం అభినందనీయమని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళా ఉపాధ్యాయులుగా మేము సంతోషంగా ఉన్నామని రెట్టింపు ఉత్సాహంతో పనిచేయటానికి సంసిద్ధ కలిగి ఉన్నామని అన్నారు. అత్యంత శ్రద్ధతో పాఠాలు విని అంచలంచలుగా మీ భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు అమ్మానాన్నలతో పాటు మీ గురువుల సహకారం ఎప్పుడూ ఉంటాయని అన్నారు. చేసే పని చిత్తశుద్ధితో చేయాలని సావిత్రిబాయి పూలే ఒక సంఘసంస్కర్తగా ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు. మహారాష్ట్రలో జన్మించిన ఆమె దేశమంతా స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. బాల్య వివాహం చేసుకొని తన భర్తను గురువుగా తీసుకొని అక్షరాభ్యాసం చేసుకుని ఆ రోజుల్లోనే ఉపాధ్యాయ శిక్షణ తీసుకున్న ఏకైక మహిళ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. 52 బాలిక పాఠశాలలు స్థాపించి ఒక సాంఘిక సంస్కర్తగా గొప్ప వ్యక్తిత్వం ఆమెది అన్నారు. పేద బాలికలు,వెనుకబడిన వర్గాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి కోసం కష్టపడి దేశంలోనే ఆదర్శవంతంగా నిలిచారని ఆమెను ఆదర్శంగా తీసుకొని ఈనాడు ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవ ప్రకటించడం సంతోషమన్నారు. అనంతరం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదినమును పురస్కరించుకొని కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు. పాఠశాలలో ఉన్న పేద పిల్లలకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సాంబశివుడు,ఎంపీడీవో చంద్రశేఖర్,కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యంబాబు,భాగం ప్రభాకర్,తక్కెళ్లపాటి దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్ మోహన్ నాయక్,గుగులోత్ ప్రసాద్,నగేష్,మట్ట రామకృష్ణ, డిసిసిబి మాజీ డైరెక్టర్ మర్సకట్ల బాలరాజు,భూక్య శివకుమార్, యాస శ్రీకాంత్,పాపబత్తిని నగేష్, తోట సుబ్బారావు,కృష్ణారెడ్డి,కీసర మోహన్ రెడ్డి,పప్పుల లక్ష్మీనారాయణ,బత్తుల భరత్,పెద్దబోయిన శ్రీనివాస రావు,భత్తుల రాము,రేపాకుల రామకృష్ణ,కాంతారావు,మచ్చా వెంకటేశ్వరరావు,కంభంపాటి పుల్లాచారి,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్వ మానవాళి కోసమే ఏసుక్రీస్తు జననం





కారేపల్లి, జనవరి 3 ,ప్రజా జ్యోతి:

సర్వ మానవాళి కోసం జన్మించిన ఏసుక్రీస్తు ప్రపంచానికి చెప్పిన వాక్యం సజీవమైనదని ప్రముఖ వ్యాకోపదేశకులు జాషువా లూథర్ పాల్ అన్నారు. సింగరేణి మండలం మాదారం ప్రభు యేసు మందిరం లో శుక్రవారం రాష్ట్ర ఫెలోషిప్ నాయకులు తన్నీరు మధుసూదన్ రావు ఫాస్టర్ పురుషోత్తమరావు, కుసుమ దంపతుల పర్యవేక్షణలో ఉపవాస కూడికల సభ నిర్వహించారు. ఈ సభ యందు ముఖ్యఅతిథిగా పాస్టర్ జాషువా లుఫర్ పాల్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో సమస్త జనులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రభు యేసు ప్రవచనాలు నేటి మానవాళికి మార్గదర్శకులుగా నిలుస్తున్నాయన్నారు. ప్రేమ దయ కరుణతో ప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని సార్ధకం చేసుకోవాలని కోరారు. దేవుడు పై ప్రేమ నమ్మకం కలిగి ఉండాలని, దేవుని వాక్యం సజీవమైనదని, దేవుని మాటలే బైబిల్ లో రాసిన వచనాల వలే ప్రజలకు చేరుతాయి అన్నారు. ప్రజల మాటల్లో ఆదరణ ఉండదని దేవుని మాటలు వినడం వలన అది మన మనసు లోతుల్లోకి వెళ్లి పరిశీలనా, పరిశోధన చేసి సత్య శీలున్ని చేస్తుందన్నారు. మంచి మాటలు వినకుండా దుష్టుడు నిరంతరం అడ్డుపడుతూనే ఉంటాడని ఏసుక్రీస్తు నమ్ముకున్న వారు ఆ దుష్టుడికి సైతం లొంగకుండా సద్గుణాలు కలిగి ఉంటారన్నారు. ఏసుక్రీస్తు జన్మ కేవలం ఒక్క అంశానికి సంబంధించింది కాదని, యావత్ విశ్వానికి ఏసుక్రీస్తు జననం పండుగలా ఉంటుందన్నారు. ఈ విశ్వాన్ని రక్షించేందుకు రక్షకుడిగా ఏసుక్రీస్తు జన్మించాడన్నారు. ప్రజలందరూ ఏసుక్రీస్తు పట్ల నమ్మకంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు తన్నీరు మధు సుధన్ రావు, మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్, కార్యదర్శి విలియం కేరి, పాల్ రాజ్, జాన్ ప్రకాష్, జయ రాజు, లాజరస్, గోగు సామెల్ వెంకటేశ్వరరావు కార్తీక్ కరుణ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టదయానంద్ జన్మదిన వేడుకలు

-జర్నలిస్టులకు స్వీట్లు పంపిణీ చేసిన ఏనుగు సత్యంబాబు



కల్లూరు జనవరి 03(ప్రజా జ్యోతి):

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు కల్లూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు.మట్టా జన్మదినం పురస్కరించుకొని కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ నివాస గృహంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు ఆధ్వర్యంలో కల్లూరు మండల జర్నలిస్టులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ,పాప బత్తిని నగేష్,ఆళ్ళకుంట నరసింహారావు,తాళ్లూరి రమేష్, బైర్ల కాంతారావు,నోటి కృష్ణారెడ్డి,భూక్య శివకుమార్, యాసా శ్రీకాంత్,మట్టా రామకృష్ణ పెద్దబోయిన శ్రీనివాసరావు,తోట సుబ్బారావు,రాజబోయిన శీను, కంభంపాటి పుల్లారావు,మాజీ ఎంపీటీసీ దామల రాజు, తురాబలి,ఉస్మాన్,జర్నలిస్టు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ ఒలింపియాడ్ వక్తృత్వ పోటీలలో చేగొమ్మ విద్యార్థుల హవా



పాలేరు జనవరి03 ప్రజా జ్యోతి

ఇంగ్లీష్ ఒలింపియాడ్ వక్తృత్వ పోటీలలో భాగంగా కూసుమంచి మండల స్థాయిలో స్థానిక కూసుమంచి ఉన్నత పాఠశాల లో శుక్రవారం జరిగిన పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగొమ్మ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించారు.ఈ పోటీలలో ఒలింపియాడ్ ఇంగ్లీష్ భాష నైపుణ్య రాత పరీక్షల్లో మండల స్థాయిలో కె. స్నేహ ప్రథమ స్థానంలో , బి. గోపి ద్వితీయ స్థానంలో నిలిచారు.వక్తృత్వ పోటీలలో చేగొమ్మ పాఠశాల విద్యార్థిని ఎం. అక్షర తృతీయ స్థానంలో నిలిచింది.మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థిని , విద్యార్థులను, శిక్షణ నిచ్చిన ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు బి. అమృ ను మండల విద్యాధికారి రాయల వీరస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి రాధాకృష్ణ ఉపాధ్యాయులు అభినందించారు.

# కారేపల్లిలో ముమ్మరంగా ఐద్వా సభ్యత్వాల చేర్పింపు

కారేపల్లి, జనవరి 3 , ప్రజా జ్యోతి :

మహిళల హక్కుల రక్షణకు ఐద్వా నిరంతర పోరాటాలు చేస్తుందని ఐద్వా సింగరేణి మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి అన్నారు. శుక్రవారం మండలంలోని విశ్వనాథపల్లి, మాణిక్యారం, పాటిమీదిగుంపు, చీమలపాడు, కోయగుంపు, గాంధీనగర్, వడ్డెరగుంపు, ఎర్రబోడు గ్రామాల్లో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలతో పాటు ఐద్వా సభ్యత్వాల నమోదు నిర్వహించారు. ఈసందర్భంగా కే.ఉమావతి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంలోని పెద్దలు మహిళలకు హక్కులు లేకుండా చేయటానికి మనుధర్మశాస్త్రం ను అమలు చేయాలని ప్రకటనలు చేస్తున్నారన్నారు. మనుధర్మ శాస్త్రం మహిళలు, బడుగు, బలహీన వర్గాల అణచివేయటానికి నిర్దేశించిందన్నారు. మహిళలపై దాడులు నిరోధించటంలో పాలకులు విఫలమవుతున్నారన్నారు. మహిళ పోరాట శక్తి సమాజంలో సమవాటాను దక్కించుకోగల్గుతామన్నారు.



ఈకార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి సూరబాక ధనమ్మ, నాయకురాళ్లు కరపటి అరుణ, మేకల స్వరూప, కేసగాని నీలిమ, రాచర్ల రాణి, రమ్య, కరపటి సీతమ్మ, శాంతమ్మ, నాగమణి, వరలక్ష్మి, కరపటి రాంబాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తిలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

సత్తుపల్లి జనవరి3 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆమె జయంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయుల మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు వేడుకలు మహిళా టీచర్స్ డే గా నిర్వహణ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఊటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా, సామాజిక, సంఘ,సంస్కర్త కవయిత్రి,మహిళా స్ఫూర్తి ప్రదాత అని తెలియజేశారు. మహారాష్ట్రలోని తన భర్త జ్యోతిబాపూలే తో కలిసి భారతదేశం లోని మహిళల హక్కులను మెరుగుపరచడం లో ఆమె కీలక పాత్ర పోషించిందని, ఆమెను



భారతదేశం స్త్రీవాద ఉద్యమ మార్గదర్శకురాలుగా భావించారు. కులం,లింగం ఆధారంగా ప్రజలపై వివక్ష మరియు అన్యాయమైన ప్రవర్తన రద్దు చేయడానికి ఆమె కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

-వాసిరెడ్డి సునీత, సంక్రాంతి రవికుమార్

తల్లాడ(వైరా), జనవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్)

స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల ఉద్దేశించి వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రస్తుత సమాజంలో జరిగే సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా, ఆధునిక సమాజాన్ని నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థినులే అధ్యాపకులుగా విద్యార్థులకు పాఠాలు బోధించి ఉపాధ్యాయ వృత్తి పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. విద్యార్థులకు పాటల పోటీ, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ప్రిన్సిపాల్ కృష్ణారావు, యన్.ఎస్.ఎస్. పీ.ఓ లింగారావు, చైతన్య, ధనమ్మ,లత అధ్యాపకులుగా వ్యవహరించిన అనూష, సానియా, తిరుపతమ్మ, గౌతమి,పావని, అధ్యాపకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






# విద్యార్థుల ఆంగ్ల భాష పరిజ్ఞానం దశల వారీగా పెరిగేలా చర్యలు





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-ఆంగ్లంలో మాట్లాడేందుకు విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి**
**-భాష పట్ల విద్యార్థులలో భయం, మొహమాటం తొలగించాలి**
**-విద్యార్దులతో మాట్లాడుతూ వి కెన్ లెర్న్ ఇంగ్లీష్ బోధనను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆంగ్ల భాష పరిజ్ఞానం దశల వారీగా పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కొణిజర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనీఖీ చేశారు. పాఠశాల నందు తరగతి గదులు, డిజిటల్ క్లాసు రూమ్ లు తిరిగి విద్యార్దులతో ముచ్చటించారు. వి కెన్ లెర్న్ ఇంగ్లీష్ డిజిటల్ క్లాస్ రూంలో ఇంగ్లీష్ బోధనను కలెక్టర్ పరిశీలించారు. ప్రస్తుతం కాలంలో ఇంగ్లీష్ భాష పరిజ్ఞానం, మాట్లాడే విధానం పై విద్యార్థులకు కలెక్టర్ అవగాహన కల్పించారు. విద్యార్దులతో కలిసి ఇంగ్లీష్ లో మాట్లాడారు. తప్పు అయిన సరే మనం ఇంగ్లీష్ మాట్లాడడం రోజు ప్రయత్నించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ భోదన కార్యక్రమం అమలవుతున్న విధానం ఉపాధ్యాయులు చెప్పే బోధన, విద్యార్ధుల భాషా పురోగతి పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. వి కెన్ లెర్న్ ఇంగ్లీష్ భాషా అమలుపై జిల్లా కలెక్టర్ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు, ఆంగ్లం మాట్లాడటంలో విద్యార్థుల పురోగతి, పాఠశాల టైం టేబుల్, తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి జిల్లాలోని 34 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 6వ, 7వ తరగతి విద్యార్థుల కోసం అమలు చేస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సును విద్యార్థులు పూర్తి స్థాయిలో ఉపయోగించుకునేలా చూడాలని అన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ లో విద్యార్థుల పురోగతి పరీక్షిస్తూ ఉండాలని, విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడుకునేలా మనం వారిని ప్రోత్సహించాలని అన్నారు. విద్యార్థులు నమ్మకంతో ఆంగ్లంలో సునాయసంగా మాట్లాడేందుకు చాలా సమయం పడుతుందని, విద్యార్థుల స్థితి గతులను ప్రతి క్వార్టర్ కు పరీక్షిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు మనవంతు కృషి చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు కాన్సెప్ట్ అర్థమయ్యేలా బోధన జరగాలని, క్లాస్ లో వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ద వహిస్తూ వారు కూడా ఆంగ్ల భాష మాట్లాడేలా చూడాలని అన్నారు. విద్యార్థులు తప్పులు మాట్లాడినా వెంటనే కరెక్ట్ చేయాల్సిన అవసరం లేదని, ముందు భయం, మొహమాటం లేకుండా విద్యార్థులు మాట్లాడడం ముఖ్యమని, విద్యార్థులలో నమ్మకం కలిగితే భాష నేర్చుకోవడం ఎక్కువ సమయం పట్టదని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, కొణిజర్ల తహసీల్దారు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా విద్యతో సమాజంలో గొప్ప మార్పు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-చదువు అనే ఆయుధంతో విద్యార్థులు అన్ని రంగాలలో పురోగతి సాధిస్తున్నారు.**
**-మహిళాలకు అక్షరజ్ఞానం అందించిన మహానీయురాలు సావిత్రి బాయి పూలె**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**








మహనీయుల స్ఫూర్తి, ఆశయాలతో విద్యార్థులు ముందుకు సాగాలని, చదువనే ఆయుధంతో ఉన్నతంగా ఎదిగి భావితరాలకు ఆదర్శంగా నిలువాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. శుక్రవారం ఖమ్మం స్థానిక మహిళా డిగ్రీ, జూనియర్ కళాశాల నందు సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్, మేయర్ లు, విద్యార్థినిలు, ఉపాద్యాయులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎందరో మహనీయులు భవిష్యత్తు తరాల నిమిత్తం ఎన్నో ఒడి దుడుకులను ఎదుర్కొని, తమ జీవితాలను త్యాగం చేసి ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే సాంఘిక దురాచారాలను అరికడుతూనే, మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన సంఘ సంస్కర్తలని వారి సేవలను కలెక్టర్ కొనియాడారు. మహిళలు విద్య ద్వారానే సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని గ్రహించగలుగుతారనే సదుద్దేశంతో 1848 సంవత్సరంలోనే మొట్ట మొదటి మహిళా పాఠశాలను నెలకొల్పి మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా కీర్తిని పొందిన సావిత్రిబాయి పూలే ప్రతి ఒక్కరికి ఆదర్శమని కలెక్టర్ తెలిపారు. సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని విద్యార్థినీలకు కలెక్టర్ సూచించారు. సమాజంలో ఎలాంటి వివక్షకు తావునీయకుండా తమ హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించిన సావిత్రిబాయి పూలే కలలను నెరవేర్చవలసిన బాధ్యత మన అందరిపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు, సిబ్బందిని కలెక్టర్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. పద్మావతి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు, ఎస్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు గుండు యాదగిరి, సిఎంఓ రాజశేఖర్, మన్సూర్, రవి మారుతి తదితరులు పాల్గొన్నారు.

# మంగళ్ తండా లో పేకాట స్థావరం పై పోలీసుల దాడి

**-నాల్గు సెల్ ఫోన్లు,రూ.2020,నాల్గు బైకుల స్వాధీనం.**



**కారేపల్లి,జనవరి 3, ప్రజా జ్యోతి:**

పేకాట స్థావరంపై జరిపిన దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు కారేపల్లె ఎస్సై ఎన్ .రాజారామ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మండల పరిధిలోని మంగళ్ తండా శివారులోని చెరువు శిఖం ప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం మేరకు దాడులు జరపగా నలుగురు వ్యక్తులను(పిల్లలమర్రి వెంకటేష్, దరావత్ చంటి, ధరావత్ గాంధీ, వాంకుడోత్ వీరన్న) అదుపులోకి తీసుకోగా..మరో ఇద్దరు పరారీలో (బాలకృష్ణ, బాబురావు) ఉన్నట్లు తెలిపారు. వీరితోపాటు 4 సెల్ ఫోన్లు,రూ.2020,4 బైకులను స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ దాడిలో పోలీస్ సిబ్బంది శంకర్ రామారావు పాల్గొన్నారనిఆయన తెలిపారు.

# ఎమ్మెల్యే దంపతులను కలిసిన రాయల రాము, తుమ్మలపల్లి రమేష్



**తల్లాడ, జనవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్):**

సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దంపతులను కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు రాయల రాము, తుమ్మలపల్లి రమేష్ కలిశారు. శుక్రవారం సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి డాక్టర్ దయానంద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అయినా నరసింహారావు, గుజ్జర్లపూడి చింటూ, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

**-కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ. శ్రీకాంత్**

**పాలేరు జనవరి03 ప్రజా జ్యోతి**



సావిత్రిభాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా అణగారిన మహిళలకు అక్షర జ్ఞానం అందించిన మహానీయులు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆ మహానీయురాలి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవడం మహిళలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు

**-డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను వెంటనే ఎంపిక చేయాలి**

**-డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించిన మంత్రి పొంగులేటి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



సంక్రాంతి లోపు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం ఖమ్మం అర్బన్ మండలంలోని మల్లెమడుగులో 84, కూసుమంచి మండలం దుబ్బ తండ (ఎర్రగడ్డ తండ)లో 29, నేలకొండపల్లి మండలం ఆచర్లగూడెం లో 18, మొత్తం 131 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, వీటిని పేదలలో నిరుపేదలను ఎంపిక చేసి వారికి పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. పాలేరు అసెంబ్లీ పరిధిలో 209 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వివిధ దశలలో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ ఇండ్లకు కూడా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి ఆ ఇండ్లు వారికి కేటాయించాలని, మిగిలిన పనులు చేసేందుకు ప్రణాళికలు, అవసరమైన నిధుల నివేదిక తయారు చేయాలని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాకపోతే ఎవరూ బాధపడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని సందేశం బలంగా వెళ్లాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ దయానంద్ జన్మదిన వేడుకలు







కల్లూరు జనవరి 03(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని రఘునాథ బంజర గ్రామంలోని రామాలయం సమీపంలో కుక్క రానా ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు గ్రామ జనాభా నడుమ ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, దయానంద్ నాయకత్వం వర్ధిల్లాలి,ఎమ్మెల్యే రాగమయి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ టపాసులు కాల్చారు.ఎంతో ఆనందంగా ఒకరినొకరు కేక్ తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామంలో ఉన్న వీధుల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులందరూ భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అదేవిధంగా చంద్రుపట్లలో ఏఎంసి డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు ఆధ్వర్యంలో బొడ్రాయి సెంటర్లో,అంగన్వాడి సెంటర్లో కేక్ ఏర్పాటు చేసి అందరికీ పంచిపెట్టారు.

# పట్టుబడిన ఇసుక వేలం పాట ఎమ్మార్వో లూధర్ విల్సన్

రఘునాధపాలెం ప్రజా జ్యోతి

**ఇసుక వేలం పాట - ఖమ్మం జిల్లా రఘునాదపాలెం మండలం గ్రామము 57.5 మెట్రిక్ టన్నుల ఇసుకను వేలం పాట పెట్టుట గురించి 8-1-2025 న ఉదయం 11:30 గంటలకు తహశీల్దారు, రఘునాదపాలెం కపబ్లిక్ నోటీసు జారీ చేయుట గురించి. ఆడిషనల్ డైరెక్టర్ (మైన్ ఃః జియోలోజ్), ఖమ్మం లేఖ సంఖ్య తెలియ చేయునది అడిషనల్ డైరెక్టర్ (మైన్ అండ్ జియోలోజీ), ఖమ్మం లేఖ 57.5 మెట్రిక్ టన్నుల ఇసుకను తహశీల్దారు స్వాదీనము చేసి, అట్టి ఇసుకను బహిరంగ వేలం పాట ద్వారా విక్రయించమని అన్నారు. 8-1-2025 బుధవారం ఉదయం 11:30 గంటలకు తహశీల్దారు, లూథర్ విల్సన్ రఘునాదపాలెం కార్యాలయము ఆవరణములో ఇసుక "బహిరంగ వేలం" జరుగుతుందని అన్నారు. బహిరంగ వేలం నికీ 8-1-2025 బుధవారం ఉదయం 11:00 గంటలకు తహశీల్దారు కార్యాలయం, రఘునాదపాలెం నందు తమ పేర్లను ముందుగానే నమోదు చేయించుకో వలెనని తాసిల్దార్ బోధర్ విల్సన్ ప్రకటనలో తెలిపారు.**

## పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డా.కోట రాంబాబు





మధిర ఆర్సి ప్రజా జ్యోతి

నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని క్యాంప్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి బుద్ధుడి విగ్రహంను బహూకరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎంఎల్ఏ మట్టా రాగమయి, జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు మట్టా దయానంద్, ఉమ్మినేని కృష్ణ, యన్నం కోటేశ్వరరావు తదితర మండల నాయకులు ఉన్నారు.

## యస్ టి బాలిక లు హాస్టల్ తనిఖీ చేసిన జిలా ఆరోగ్య అధికారిని డాక్టర్ కళావతి బాయ్



మధిర ఆర్సి ప్రజా జ్యోతి

శుక్రవారం మధ్యాహ్నాం మధిర హరిజనవాడ లో వున్నా యస్ టి బాలికలు హాస్టల్ ను డిఎంహెచ్ఓ కళావతి బాయ్ వైద్య అధికారులు బృందం సందర్శించి పిల్లలు కు వండు తున్న అన్నము కూరలు మరియు వసతి, స్టోర్ రూము శానిటేటేషన్, త్రాగునిరు పరిశీలన చేసి హాస్టల్ సిబ్బంది కీ పలు సూచనలు చేశారు. కొంతమంది బాలికలకు స్వయంగా కళావతి బాయ్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన రు డిఎంహెచ్ఓ సమక్షంలో పీహెచ్ సిబ్బంది బాలిక లు కు షేకిల్ సెల్ ఎనిమియా రక్త పరీక్షలు నిర్వహించినారు ఈ కార్యక్రమం లో హెచ్ఎస్ సుబ్బలక్ష్మి హెచ్ఇఓ సనప గోవింద్, ఎఎన్ఎమ్ వి విజయకుమారి, జె విజయలక్ష్మి ఆశ కార్యకర్తలు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



మధిర ఆర్సి ప్రజా జ్యోతి

శుక్రవారం యుపిఎస్ ఆత్కూరు పాఠశాల లో సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలోని ఏకైక మహిళ ఉపాధ్యాయురాలైన గుల్జార్ ని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యాంప్రసాద్, ఉపాధ్యాయులు కమాల్, వెంకటరావు పాల్గొన్నారు.

# దయానంద్ దంపతులకు నూతన సంవత్సర మరియు పుట్టినరోజు శుభాకాంక్షలు





**-మెడికల్ మరియు పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ (హెచ్ 1) యూనియన్ నాయకులు: బి నాగేశ్వర రావు**

**పెనుబల్లి, జనవరి 03, ప్రజాజ్యోతి :**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పుట్టినరోజు సందర్బంగా శుక్రవారం తెలంగాణా మెడికల్ మరియు పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్ 1) యూనియన్( ఐ ఎన్ టి యు సి అనుబంధం )రాష్ట్ర జాయింట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి నాగేశ్వర రావు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్ లను సత్తుపల్లి క్యాంప్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ నాయకులు ఎస్కే బషీరుద్దీన్ జిల్లా మరియు మండల కమిటీ సభ్యులతో పాల్గొని మట్టా దయానంద్ రాగమయి లకు పుట్టినరోజు రోజు శుభాకాంక్షలు మరియు హ్యాపీ న్యూ ఇయర్ విషెస్ తెలియజేయటం జరిగింది.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను బాధితులకు ఇన్స్పెక్టర్ మురళీ

**జనవరి 03, ప్రజాజ్యోతి :**



శుక్రవారం పోగొట్టుకున్న 13 మొబైల్ ఫోన్లను (CEIR) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు ముదిగొండ ఇన్స్పెక్టర్ మురళీ తెలిపారు. బాధితులు పోగొట్టుకున్న/చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను CEIR పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన సైబర్ సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో ముదిగొండ పోలీస్ స్టేషన్ లోయజమానులకు ఇన్స్పెక్టర్ చేతుల మీదుగా అప్పగించారు. ఈ సందర్భంగా ముదిగొండ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు రెండు లక్షల విలువ గల 13 ఫోన్లను బ్లాక్ చేసి,వాటిని ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు. ఒక్కొక్క మొబైల్ ఫోన్ లక్ష యాభై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్నా,. నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆధారపడేంతగా ప్రాధాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న /చోరికి గురైతే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఎస్సై నరేష్, కానిస్టేబుల్ శ్రీను,కోటేశ్వరరావు సిఐ అభినందించారు.

# రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద విజయ్ కుమార్ జన్మదిన వేడుక





**పెనుబల్లి, జనవరి 03, (ప్రజాజ్యోతి):**

పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద విజయ్ కుమార్ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానుల మధ్య భారీ కేకున కట్ చేసి స్వీట్ల ను పంచిపెట్టారు. కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర్లు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామరావు, చీకటి రామారావు, రాజబోయిన కోటేశ్వరరావు, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, కీసరి శ్రీనివాస్ రెడ్డి, వంగా దామోదర్ రావు, పిల్లి నవజీవన్, మాలోత్ రాధాకృష్ణ, మిట్టపల్లి కిరణ్ కుమార్, గూడూరు మాధవరెడ్డి, దొంతు మాధవరావు, వంగా నిరంజన్ గౌడ్, కరిముల్లా, మేక తోటి కాంతయ్య, గోదా చెన్నారావు, దాసరి చెన్నారావు, అన్నపురెడ్డి శ్రీనివాస్, ప్రకాష్ మొదలగు నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# మట్టా దయానంద్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత గణేశుల రవి



**తల్లాడ, జనవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్):**

సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ దంపతులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూతనకల్లు నేత గణేశుల రవి కలిశారు. ఆయన ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు శుక్రవారం సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి డాక్టర్ దయానంద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయిని కలిసి కొద్దిసేపు మాట్లాడారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి రానున్న రోజుల్లో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిన్నెర శీను, వంగూరు భూషణం, నల్లగొండ శంకర్, సుధాకర్ , తదితరులు ఉన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం

**-ఎంవిఐ : రాజశేఖర్**




**పెనుబల్లి, జనవరి 03, ప్రజాజ్యోతి :**

ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదలను నివారిద్దాం అని ఎంవిఐ రాజశేఖర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్ భద్రత మాసోత్సవాల సందర్భంగా పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామం వద్ద ఉన్న తెలంగాణ సరిహద్దు ఆర్ టిఏ చెకపోస్ట్ లో శుక్రవారం డ్రైవర్లకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను విధిగా పాటించి క్షేమంగా ఇల్లు చేరాలని మీ కోసం ఒక కుటుంబం ఎదురుచూస్తుందని గుర్తుంచుకోవాలని అన్నారు. మీరు జాగ్రత్తగా ఉంటే ఎదుటి వారి ప్రాణం కూడా క్షేమంగా ఉంటుందని డ్రైవర్లకు సూచించారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణం చేయొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో చెకపోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.